ప్రజాశక్తి

శనివారం 4 నవంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జగనన్నా...డ్రోన్లు ఏవన్నా!

- అమలుకు నోచని 'యంత్రసేవ'
- ధర, ఏజెన్సీల నిర్ధారణలో తీవ్ర జాప్యం
- ఖరీఫ్ సీజన్ ముగిసినా అందని వైనం

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టడంలో భాగంగా డ్రోన్ టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. యంత్రసేవా పథకంలో భాగంగా లబ్ధిదారులకు 2023 ఖరీఫ్ సీజన్లో అందుబాటులోకి రావాల్సిన డ్రోన్లు....రబీ సీజన్ ప్రారంభమైనా అందుబాటులోకి రాకపోవడం లబ్ధిదారులను ఆందోళనకు గురిచేస్తోంది.

2023-24 ఖరీఫ్ సీజన్లో కస్టమ్ హైరింగ్ సెంటర్ల (సిహెచ్‌సి) ద్వారా వ్యవసాయ పనులకు అవసరమైన కిసాన్ డ్రోన్లకు అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. వేసవిలో డ్రోన్లకు దరఖాస్తులను స్వీకరించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలిదశలో మండలానికి ఒకటి చొప్పున జిల్లాలో 25 గ్రూపులను ఏర్పాటు చేసి డ్రోన్లను అందించాలని వ్యవసాయ అధికారులు నిర్ణయించారు. జిల్లాలో 18 గ్రూపులు దరఖాస్తు చేశాయి. గ్రూపులో అర్హులైన వ్యక్తులు 18 మందికి డ్రోన్ల ఆపరేటింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ భూములకు మందులు పిచికారీకి డ్రోన్లకు ఒకచోట నుంచి మరో చోటకు తరలించడానికి కొందరు లబ్ధిదారులు లక్షలాది రూపాయలు వెచ్చించి వాహనాలను కొనుగోలు చేశారు. కానీ ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ మొదలైనా ఇప్పటికీ లబ్ధిదారులకు డ్రోన్లు అందలేదు.

ఏజెన్సీల ఖరారు, ధర నిర్ణయంలో జాప్యం

ఒక్కో డ్రోన్ ఖరీదు రూ.10 లక్షలు అవుతుందని, అవసరమైన మొత్తం నగదును సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు ఈఏడాది జూన్‌లోనే లబ్ధిదారులకు సూచించారు. నగదు మొత్తం చెల్లించిన తర్వాత 40 శాతం రాయితీని తిరిగి లబ్ధిదారుల ఖాతాల్లో చేస్తామని చెప్పుకొచ్చారు. ఈక్రమంలోనే ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిన వెంటనే డబ్బులు చెల్లించేందుకు వీలుగా అప్పులు చేసి మరీ ఆ నగదును బ్యాంకు ఖాతాల్లో నిల్వ చేశారు. కానీ ఖరీఫ్ సీజన్ ముగిసినా డ్రోన్లు అందుబాటులోకి రాలేదు. ఈ సీజన్లో ఒక ఎకరంలోని పంటలకు పురుగు మందులు పిచికారీ చేసేందుకు రూ.300 కిరాయిగా తీసుకుంటున్నారు. అదే డ్రోన్ల సహాయంతో రోజుకు 20 ఎకరాలకుపైగా ఉన్న పంటలపై మందులు పిచికారీ చేయవచ్చని చెప్పడంతో కొందరు లబ్ధిదారులు ప్రయివేటుగా డ్రోన్ల కొనుగోలుకు ప్రయత్నించారు. అయితే డిపార్ట్‌మెంటల్ ఆఫ్ సివిల్ ఎవియేషన్ (కేంద్ర ప్రభుత్వ శాఖ) అనుమతులులేని డ్రోన్లకు ఉపయోగించడాన్ని అంగీకరించబోమని ప్రభుత్వం మెలిక పెట్టింది. దీంతో ప్రయివేటుగా డ్రోన్ల కొనుగోలు ప్రక్రియను లబ్ధిదారులు ఉప సంహరించుకున్నారు. మరోపక్క (మిగతా 6లో)

శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న జెసి సంపత్‌కుమార్

15 నుండి ధాన్యం కొనుగోళ్లు

- ఖరీఫ్‌లో 1.38 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం
- ఎన్‌టిఆర్ జిల్లా జెసి సంపత్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ

ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. విజయవాడ కలెక్టరేట్‌లోని గాంధీనగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లకు టిసిఎస్ సంస్థ సాంకేతిక సిబ్బందిచే శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్‌లో 1.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి 169 క్లస్టర్ రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో గత మూడు వ్యవసాయ సీజన్ల నుండి ఆన్‌లైన్ విధానం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, గతంలో ఎదుర్కొన్న సమస్యలు మరలా పునరావృతం కాకుండా వాటిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తేమ, నూక శాతం కొలతల విధానాన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలోని (మిగతా 6లో)

సమావేశంలో మాట్లాడుతున్న బివి రాఘవులు

నవంబరు 15న విజయవాడలో జరగనున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక, ఆక్షేపణీయ, దళిత, గిరిజన వ్యతిరేక రాజకీయాలను ప్రజలకు వివరించేందుకు ప్రజారక్షణభేరి యాత్ర చేస్తున్నామని, ప్రజలందరూ దీనికి సహకరించాలని కోరారు.

వార్త మెయిన్‌లో

దళిత యువకుడి పట్ల

అమానుషంపై ఆగ్రహం

- కంచికచర్లలో దళిత సంఘాల నిరసన
- నిందితుల్లో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్లలో దళిత యువకుడిని కిడ్నాప్ చేసి అతడి పట్ల అమానుషంగా వ్యవహరించిన అగ్రకుల యువకులపై చర్యలు తీసుకోవాలని, బాధిత దళిత యువకుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిఎస్‌సి, దళిత సంఘాల ఆధ్వర్యంలో కంచికచర్లలో ధర్నా నిర్వహించారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని బిఎస్‌పి నాయకులు బర్రె ఉదయ్‌కిరణ్ డిమాండ్ చేశారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించి, కుటుంబానికి 2 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బాధితుడికి న్యాయం చేయాలని కంచికచర్లలో ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నిందితుల్లో నలుగురు అరెస్టు

కంచికచర్లలో దళిత యువకుడిని కిడ్నాప్ చేసి దాడి చేసిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు నందిగామ రూరల్ సిఐ నాగేంద్ర కుమార్ తెలిపారు. నిందితులు ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామానికి చెందినవారని పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు సింగిరెడ్డి హరీష్‌రెడ్డితో పాటు గొడుగు అనిల్‌రెడ్డి, సింగిరెడ్డి విష్ణు, భవనం శ్రీకాంత్ రెడ్డిలను అరెస్టు చేసి ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటితో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి పరామర్శ

అగ్రకుల యువకుల చేతిలో కిడ్నాప్‌కు గురై తీవ్ర గాయాలపాలైన బాధిత దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్‌ను శుక్రవారం వైసిపి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సి అరుణ్‌కుమార్ పరామర్శించారు. నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత దళిత యువకుడి కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. యువకుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య పరామర్శ

విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు శ్యామ్ కుమార్‌ను నందిగామ మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి నాయకురాలు తంగిరాల సౌమ్య శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిడ్నాప్ చేసిన వారిలో సంతనూతలపాడు నియోజకవర్గం గణపవరం గ్రామానికి చెందిన ప్రముఖ వైసిపి నాయకుడు కుమారుడు హరీష్ రెడ్డి ఉన్నాడని, అతడు విదేశాలకు వెళ్లే నిమిత్తం అన్నీ సిద్ధం చేసుకుని ఉన్నందున ఆ పార్టీ నాయకులు తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి కేసును నీరు కార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దళిత నాయకులు పోలీసు వారిని ఒత్తిడి చేయడంతో డిఎస్‌పి మేకా సత్తిబాబు కేసు నమోదు చేస్తామని చెప్పారన్నారు.

కిడ్నాప్, దాడి ఇలా జరిగింది

కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన కాండ్రు శ్యామ్ కుమార్ నందిగామలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ పూర్తి (మిగతా 6లో)

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా సమీక్షలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు

వార్త 7లో

ఎండిన పంటలు పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు రాకెట్ సప్లయ్ ఛానల్ పరిధిలో ఉన్న సోముకుంట, పోతుల చెరువుల ఆయకట్టులో ఎండిపోయిన వరి పంటలను టిడిపి నాయకులు శుక్రవారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ కన్వీనర్ శావల దేవదత్తు మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా వరి, పత్తి, మిర్చి పంటలు నీళ్ల లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రితో, కృష్ణాబోర్డుతో మాట్లాడి సాగర్ జలాలు శ్రీశైలంలో నుంచి తీసుకురావటంలో ముఖ్యమంత్రి కృషిచేసి ఉంటే రైతులకు ఈ దుస్థితి వచ్చేది కాదని చెప్పారు. వర్షా భావ పరిస్థితిలో ఎండిపోయిన పంటకు ఎకరానికి 50,000 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మోటారు పంపు సెట్లు పంపిణీ

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో గ్రామ సచివాలయంలో రైతులకు పంపు చెట్లను ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాల కన్నా రైతుల సమస్యలు పరిష్కరించడంలో మన ప్రభుత్వం కృషి చేస్తుందని రానున్న రోజుల్లో రైతులు సమస్యలు పరిష్కారం చేయడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తామని చెప్పారు. చౌటపల్లికి చెందిన కోట రామారావు బోడవాడకు చెందిన శాంత కుమారి, జమ్మవరానికి చెందిన రామారావుకు పంపుసెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి గ్రామ సర్పంచి రామావత్ కోటి రాము పసుపులేటి సాయిబాబు సహకార సంఘం అధ్యక్షులు పూల రాంబాబు వైసిపి నాయకులు కోటేరు ముత్తారెడ్డి ఆవుల రమేష్ బాబు షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షానాజీ వేగం తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కంచికచర్ల : చెవిటికల్లు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్, వివిధ ప్రభుత్వ నిధులు 16 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, ఎంపిపి బషీర్, వైస్ ఎంపిపిలు వెలగలేటి మాధవి పాల్గొన్నారు

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ మాగంటి వెంకట రామారావు (అబ్బాయి) వైసిపిని వీడి, అను చరులతో కలిసి టిడిపిలోకి చేరారు.

దేవినేని ఉమా సమక్షంలో టిడిపి లోకి చేరిన నాయకులు

ఆయనతో పాటు నక్కలంపేట సొసైటీ అధ్యక్షుడు నెమలిపురి గాంధీ, పరిటాల వైసిపి అధ్యక్షుడు కర్ల వెంకటేశ్వరరావు టిడిపిలోకి చేరారు. శుక్రవారం రాత్రి మండలంలోని నక్కలంపేట గ్రామంలో మాగంటి అబ్బాయి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ తదితరులు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల నుండి నక్కలంపేట వరకు ర్యాలీ నిర్వహించారు.

ఓటరు నమోదు అవకాశం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే పౌరులు నూతనంగా ఓటు హక్కు పొందుటకు ఫారం-6, ఓటు తొలగింపుల కొరకుఫారం-7, ఓటు గుర్తింపు కార్డులో సవరణలు, మార్పులు చేర్పులు కొరకు, ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి మార్పు కొరకు, అదే విధంగా ఒక నియోజక వర్గం నుండి మరొక నియోజక వర్గానికి ఓటు బదిలీ చేయుటకు ఫారం 8 క్లెయిమ్లను స్వీకరించేందుకు సంబంధిత పోలింగ్ కేంద్రం వద్ద బూత్ స్థాయి అధికారులు ఫారం 6,7,8తో ఉదయం 9 గంటల నుండి సాయంకాలం గం.05.00 ల వరకు బిఎల్ఓలు అందుబాటులో ఉండవలసినదిగా, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి : రక్షణ నిధి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం మీటింగ్ హాల్లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అన్ని పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారానికి ఏ కొండూరు పిహెచ్సి వద్ద డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కిడ్నీ రోగులకు ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతానికి కృష్ణ జలాల సరఫరా జరుగుతుందని తద్వారా

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రక్షణనిధి

సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కెఎస్ఎస్ రవికాంత్ ఎ.కొండూరు సర్పంచ్ వేంపాటి రజిని మాధవరం సర్పంచ్ కుక్కల సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిపో సమస్యలపై వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఆర్‌టిసి డిపో సమస్యలను పరిష్కరించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్ ఏపిఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఆర్టీసీ డిపోను సందర్శించిన తిరుమలరావును నాగేంద్ర ప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి సమస్యలను వివరించారు. ప్రయాణికులు కండీషన్ లేని బస్సుల్లో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, సమయ పాలనలేని తిరువూరు డిపో బస్సు సర్వీసులతో విజయవాడ వెళ్లేందుకు ఇష్టపడని ప్రయాణికులు ఎక్కువ గా తెలంగాణ నుండి వస్తున్న బస్సులను



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆశ్రయిస్తున్నారని చెప్పారు. పగటిపూట హైదరాబాద్ బస్సు సర్వీసులు నడపాలని, ఖమ్మం, సత్తుపల్లి ప్రాంతాలకు బస్సులు నడపాలని, మచిలీపట్నం సాయంత్రం ఐదు గంటలకు తీసేసిన బస్సు సర్వీసులు పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బలగాని వెంకటేశ్వరావు, పంతంగి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గం చెన్నారావుపాలెం, జుజ్జూరు, నరసింహారావుపాలెం గ్రామాల్లో 'గడపగడపకు - మన ప్రభుత్వం' పూర్తవడంతో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను

మాట్లాడుతున్న ఎంఎల్ఎ

యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు జగనన్న ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రజలు అడిగిన రోడ్లు, డ్రైన్ల, కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రణాళికలను త్వరితగతిన రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో 16వ వార్డులో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్.జయరాం పర్యటించారు. వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు.వార్డులో ఉన్నటువంటి బోర్ల పనితీరు పరిశీలించి మరమ్మత్తులకు గురిఅయిన వాటిని రిపేర్లు చేయించవని సిబ్బందికి సూచించారు. ఇంటి నిర్మాణాలు చేసుకొని మిగిలిపోయిన మట్టికుప్పలు రోడ్డుపై అడ్డంగా పోసేవారిపై అపరాధ రుసుం విధించాలని సూచించారు. వర్షాకాలంలో పోతున్న కుళాయిలకు క్యాప్ లను ఏర్పాటు చేయమని సూచించారు దోమల నివారణకు వార్డులో

నందిగామ 16వ వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ జయరాం

జరుగుచున్న డే ఫాగింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేటలో 'భవిష్యత్తు గ్యారంటీ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే లబ్దిదారులకు చేకూరే ప్రయోజనాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించి షూరిటీ బాండ్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. సీతారాంపురంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ కరపత్రాలను పంపిణీ చేశారు.

పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుమ్మ మధు భార్య మంగమ్మ, గుడారు శ్రీనివాసరావు కుమారుడు మహేంద్ర ఇటీవలే బైకు ప్రమాదానికి గురయ్యారు. హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన వారిరువురిని శుక్రవారం టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పరామర్శించారు.

5న యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నవంబర్ 5 న ఇబ్రహీంపట్నంలో జరిగే యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశాలకు జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 5న ఉదయం 9 గంటలకు ఇబ్రహీంపట్నంలోని వి.టి.పి.యస్ 'ఎ' కాలనీ లో గల యస్.వి.సి.టి కళ్యాణ మండపంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి యస్.పి.మనోహర్ కుమార్, సి.ఐ.టి.యు నాయకులు డి.వి.కృష్ణ, యుటిఎఫ్ జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, స్థానిక అధికారులు, జిల్లా వ్యాప్తంగా టీచర్స్ పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏ యన్ కుసుమ కుమారి వ్యవహిస్తారని పేర్కొన్నారు.

లేబర్ యాక్ట్‌పై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం - : ఛాంబర్ ఆఫ్ కామర్స్ మైలవరం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్వీఎస్ కళ్యాణమండపంలో వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు లేబర్ యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్యాంబాబు మాట్లాడుతూ నూతనంగా వ్యాపారం ప్రారంభించే వాళ్ళు నెల రోజుల్లో లైసెన్సు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ లేబర్ యాక్ట్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ యాక్ట్‌లో కొన్ని మార్పులు చేర్పులు చేశాయని వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్యాంబాబును సత్కరించారు.

విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్లతాతారావ్ తాపవిద్యుత్ కేంద్రంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ఎపిజెన్‌కో ఆధ్వర్యంలో ఎపిజెన్‌కో సెక్యూరిటీ విజిలెన్స్ ఆధ్వర్యంలో అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను చీఫ్ ఇంజనీర్ పి.నవీన్ గౌతమ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా డిఎస్‌పి, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ బి.మెహర్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక డివి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అవినీతి రహిత భారతదేశంలో యువకుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు అవినీతి రహిత భారతదేశంగా మారాలంటే ఏమిచేయాలి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా పుల్లయ్య

ప్రజాశక్తి - భవానీపురం : ఏపి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య శుక్రవారం గొల్లపూడిలోని బిసి సంక్షేమ భవన్ నందు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ నూతన చైర్మన్ టి .పుల్లయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరుపతి శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ప్రజా ప్రతినిధులు, సహచర బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లు నాయకులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం దంపతులు శుక్రవారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికా రులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చే యించారు. అనంతరం ఇఒ కె.ఎస్. రామరావు ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మంత్రి కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానంలో దసరా మహోత్సవాలు -2023 విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా దసరా ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు తమ పూర్తి సహాయ సహకారాలందించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను దుర్గగుడి ఇఒ కెఎస్ రామారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల విజయవంతానికి కృషిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులలో శాస్త్రీయ దక్పథం, సజనాత్మక పెరగడానికి చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ముస్తాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం .వి. సుబ్బారావు తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాలు 2023 గోడ పత్రికను శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆయన ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక ప్రతినిధి షేక్ ఇమామ్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు 4 దశలలో ఉంటాయని, మొదటి దశ నవంబర్ 10వ తేదీ పాఠశాల స్థాయిలో ఉంటుందని, రెండవ దశ మండల స్థాయిలో నవంబర్ 30వ తేదీన గన్నవరంలో జరుగుతుందన్నారు. మూడవ దశ జిల్లా స్థాయిలో డిసెంబర్ 17వ తేదీన మరియు చివరి దశ రాష్ట్రస్థాయిలో 2024 జనవరి 27 మరియు 28 తేదీలలో జరుగుతాయని వివరించారు. ఈ సైన్స్ సంబరాల్లో పాల్గొనటానికి ప్రతి పాఠశాలలో 8 9 మరియు 10వ తరగతి చదివే విద్యార్థులు అర్హులని తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమంలో ఈ సంబరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. పాఠశాల స్థాయిలో 8 9 మరియు 10 తరగతి విద్యార్థులలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు పాఠశాల జట్టుగా మండల స్థాయిలోకి ప్రవేశిస్తారని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల నుంచి రెండు టీంలు అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల నుండి రెండు టీములను ఎంపిక చేసి జిల్లాకు పంపిస్తామని తెలియజేశారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం పొందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల జట్లను రాష్ట్రస్థాయికి పంపిస్తారని తెలిపారు. ఇతర వివరముల కొరకు 7799985786 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి,, గీత భారతి, లక్ష్మణరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

పుట్టగుంట సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : హనుమాన్‌జంక్షన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న 40 మంది పోలీస్ సిబ్బందికి పుట్టగుంట హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ యూనిఫామ్ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన చెక్‌ను హనుమాన్ జంక్షన్ ఎస్సై అన్నాబత్తుల దుర్గలక్ష్మి జనార్దన్‌కు అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు నవీన్ నరసింహమూర్తి మాట్లాడుతూ పుట్టగుంట సతీష్ కుమార్ పోలీస్ డిపార్ట్మెంట్ కోసం లక్షలాది రూపాయలు విరాళాలుగా అందించటమే కాకుండా హనుమాన్ జంక్షన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మించి ఇచ్చారన్నారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ జంక్షన్ సర్కిల్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన అందించిన ఆర్థిక సహాయం చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు.

ఉపాధి హామీ గ్రామసభలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మండలంలోని ఆముదాలపల్లి, గారపాడు, కోయగొరపాడు, ఆత్కూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించామనిఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. 2024 25 సంవత్సరమునకు గాను ఉపాధి ప్రణాళిక, పనులు గుర్తిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్, సీనియర్ మేట్లు, గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

రెడ్డంకయ్య సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉప్పాల రెడ్డంకయ్య సేవలు ప్రశంసనీయమని పలువురు పోస్టల్ ఉద్యోగులు ప్రస్తుతించారు. సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్గా మూడు సంవత్సరాలు పనిచేసిన రెడ్డంకయ్య బదిలీపై విజయవాడ రీజినల్ ఆఫీసుకు వెళుతున్న నేపథ్యంలో శుక్రవారం పోస్టల్ ఉద్యోగులు ఆయన వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు గుర్తు చేశారు. ఏస్పీఎం రాంబాబు, ఎంఒలు నాగలక్ష్మి, జగన్మోహన్రావు, ఇతర ఎస్పీఎంలు పాల్గొన్నారు.

బుద్దా వెంకన్నకు నోటీసులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపి ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్నకు సిఐడి పోలీసులు శుక్రవారం నోటీసులు అందజేశారు. చంద్రబాబు రిమాండ్‌కు వ్యతిరేకంగా జడ్జిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆరోగ్య పరీక్షల కోసం హైదరాబాదు వెళ్లిన వెంకన్నకు హైకోర్టు ఆదేశానుసారం సిఐడి పోలీసులు హైదరాబాద్ వెళ్లి నోటీసులు అందజేశారు.

ప్రజా రక్షణభేరిని విజయవంతం చేయాలి

ఉంగుటూరులో...

పెనమలూరులో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : 15 విజయవాడలో జరిగే బహిరంగ సభకు మండలం నుండి వందలాదిగా తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి పిలుపునిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల నాయకత్వన అజిత్ సింగ్ నగర్ ఎంబి స్టేడియంలో జరిగే బహిరంగ సభ గోడ పత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి మాట్లాడుతూ లౌకికవాదం ప్రజాస్వామ్యం అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని ఓడించాలని అదేవిధంగా బిజెపికి కొమ్ముకాస్తున్న మన రాష్ట్రంలోని పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు, సలీం వద్దు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి వేలాదిగా తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మల్లంపల్లి ఆంజనేయులు, ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు. పెనమలూరు : ఈనెల 15న విజయవాడ సింగ్ నగర్ లో మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ప్రజా సమస్యల పరిష్కారానికై జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కానూరు కొత్త ఆటోనగర్లో కార్మికులకి సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్కే మస్తాన్వలి, తాడిగడప మున్సిపాలిటీ సిపిఎం నాయకులు అన్నవరం శ్రీనివాసరావు, ఐద్వామహిళా సంఘం పెనమలూరు మండలం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు మద్దినేని సాంబశివరావు పాల్గొన్నారు.

దంతాల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో దంతాల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమా రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ కె రూపా జి పాల్గొని విద్యార్థులకు దంతాల పరిశుభ్రత ఆవశ్యకత సు దంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని విధానాలను దంతాల అపరిశుభ్రత వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కంప్యూటర్ అధ్యాపకులు స్వర్ణ జ్యోతిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపాల్ రాజీనాల అంకారావు, ఐక్యు ఎస్ఈ కోఆర్డి నేటర్ డాక్టర్ పి బి సంజయ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 8070 మందికి పైగా వైద్య సేవలు అందించామని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ ఉంగు టూరు మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష 12 వైద్య శిబిరాల్లో 8070 మంది వైద్య సేవలు పొందినట్లు వివరించారు. ఉంగుటూరు మండలంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఇంకా కావాల్సిన మెరుగైన మౌలిక సదుపాయాల కొరకు ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీమతి కె వాణి, డాక్టర్ వివి సుబ్బారావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రవేశద్వారం ప్రహరీ గోడ ప్రధాన రహదారి వెంబడి ఉన్న ముళ్లపదలు పిచ్చి మొక్కలు తొలగించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి దుర్గారమేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, అధ్యాపకులు ఐ రవిశంకర్, కె నాగరాజు పాల్గొన్నారు.

రైలు ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని పెద్ద అవుటపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో రైలు ఢీకొని బలుగురి అజయ్ (24) మృతిచెందాడు. అజయ్‌ది నూజివీడు మండలం రేగుంట గ్రామమని ఏలూరు రైల్వే స్టేషన్ ఎస్ఐ డి. నరసింహారావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని రొయ్యూరు శివారు తోడేళ్ల దిబ్బలంక గ్రామానికి చెందిన మైలు రమేష్ అనే వ్యక్తి గత నెల పదవ తేదీ నుంచి కనిపించడం లేదని రమేష్ అన్న మైలు రామ్మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తోట్లవల్లూరు ఎస్సై పి.విశ్వనాథ్ తెలిపారు. మైలు రమేష్ ఆచూకీ తెలిసినవారు తమకు తెలపాలన్నారు. రమేష్ కు లోకజ్ఞానం తక్కువగా ఉంటుందని, తను వెళ్ళిన దారిని తిరిగి రావడానికి గుర్తుంచుకోలేడని రామ్మోహన్ ఫిర్యాదులో తెలిపారని ఎస్ఐ తెలిపారు. దీనిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- మోపిదేవి : మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామానికి చెందిన పోతాడు వెంకన్న బాబు ఇంటి వద్ద గోనె సంచులు లో నిల్వ ఉంచిన 80 బస్తాల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరిగిన దాడుల్లో పిడిఎస్ డిటి సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ వెంకటేశ్వరరావు ఎస్ ఎస్ వి ప్రధాన్, జె మురళీధర్ తదితర ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ వైద్యులు నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ వైద్యుడు వీరంకి నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం మరణించారు. సుదీర్ఘకాలంగా ఉయ్యూరు, పరిసర గ్రామాల ప్రజ లకు వైద్యసేవలందించిన నాగేశ్వరరావు ఉత్తమ వైద్యునిగా పేరుగడించారు. తొలినాళ్ల లో కేసీపీ కర్మాగారంలో వైద్యునిగా పనిచేసిన ఆయన శ్రీరామా నర్సింగ్ హోమ్ పేరిట వైద్యశాల నడుపుతున్నారు. నాగేశ్వరరావుకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కాగా కుమారుడు, భార్య కొంతకాలం క్రితం మరణించారు. కోడలు స్త్రీల వైద్య నిపుణురాలిగా హాస్పిటల్ నిర్వహిస్తున్నారు. పట్టణంలో వైద్యులు, ప్రముఖులు నాగేశ్వరరావు మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేశారు.

వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మచిలీపట్నం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో "అవినీతిని అరికడదాం దేశానికి కట్టుబడి ఉందాం " అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అయినంపూడి ఆనంద కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే అవినీతిపై ప్రశ్నించే హక్కు కలిగి ఉండాలన్నారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ విజిలెన్స్ అధికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ 30వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు జరిగే విజిలెన్స్ వారోత్సవాలు పురస్కరించుకుని కళాశాలలో శుక్రవారం జరిగిన పోటీలలో దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు .అవినీతి రహిత సమాజ స్థాపనలో నేటి విద్యార్థుల పాత్ర కీలక అయిందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హిరణమై,సాజిదా సుల్తానా, కళ్యాణి ,సోమ సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి - వీరులపాడు : ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులకు కమర్షియల్ బ్యాంకులకు దీటుగా వ్యవసాయ రుణాలను అందజేస్తున్నామని జనరల్ మేనేజర్ గణేష్ రామన్ పేర్కొన్నారు. జుజ్జూరు గ్రామంలో నూతనంగా ఆధునీకరించిన ఇండియన్ బ్యాంకును విజయవాడ జోనల్ మేనేజర్ వి.ఆర్.కె.సుబ్రహ్మణ్యంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుజ్జూర్ ఇండియన్ బ్యాంక్ 85 కోట్ల వ్యాపారవాదిగా నిర్వహిస్తుందని రానున్న మార్చి నెలకు 100 కోట్ల వ్యాపారాన్ని కొనసాగించాలని బ్యాంక్ అధికారులను కోరారు. రైతులకు వ్యవసాయ రుణాలు అందించడంలో రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు ఒక రైతుకు రూ.1.60 లక్షలు మాత్రమే అందజేస్తున్నామని రైతుల ఇబ్బందులు దష్టిలో పెట్టుకొని రుణాన్ని పెంచడం కోసం ఆర్‌బిఐ అధికారులను కోరి ఉన్నామని ఆదేశాలు అందగానే రైతులకు అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 475 బ్రాంచ్‌లు కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో ఇండియన్ బ్యాంక్ శాఖలను 500లకు పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, రత్నకిషోర్, లాల్ అహ్మద్ గౌస్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంచుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఆధునిక కాలంలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంచు కుంటేనే మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇఎండిపి రిసోర్స్ పర్సన్ ఎం.రాంప్రదీప్ తెలిపారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యవస్థాపక మనస్తత్వ అభివద్ధి కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మన బలహీనతలపై కంటే, మనకున్న బలాలపై దష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరంలో వెలంపల్లి

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజల ఆరోగ్యమే సీఎం జగనన్న ధ్యేయమని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస రావు అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో 500 నుండి 800 మంది ప్రజలు వైద్యం చేయించుకుంటున్నారని చెప్పారు. శుక్రవారం స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 38,43,44,45,53,54 డివిజన్లలోని ఆరు సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం మందులు పంపిణీ పరిశీలించారు. కార్యక్రమంలో 45వ కార్పొరేటర్ మైలవరపు మాధురీలావణ్య, 45వ డివిజన్ వైసీపీ నాయకులు దుర్భేసుల హుస్సేన్, ముత్తా వాసు,బి.కోటేశ్వరరావు, బోర మల్లేశ్వరరెడ్డి, ముత్యాల రాంబాబు, పాల్గొన్నారు.

ప్రసాదం కౌంటర్ తనిఖీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్‌లోని ఓం టర్నింగ్ వద్ద ఉన్న ప్రసాదం కౌంటరును ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వివరములు అడిగి తెలుసుకొని, కొన్ని సూచనలు చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానం మహామండపంలో మంచినీరు, శానిటేషన్‌లను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మహామండపంలో మంచినీరు, శానిటేషన్‌ను పరిశీలిస్తున్న చైర్మన్

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మైలవరం : విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.చరణ్ తేజ్, వెలుగు అజయ్ కుమారు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శుక్రవారం బంధు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువజన సంఘాలు ఎనిమిదిన బందుకు పిలుపునిచ్చాయని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక కూలి పనులకు వెళ్తున్నారని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని విద్యార్థులంతా ఐక్యంగా ఉండి కాపాడుకోవాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితేనే ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జర బల కార్తీక్, సక్కుర్తి మోహన్, సాగర్, మండల ఉపాధ్యక్షులు సందీపాము విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బంద్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా శుక్రవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఇఒ ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

చిన్నారి చికిత్సకు 'దీవెన' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బ్లడ్ క్యాన్సర్‌తో బాధ పడుతున్న కృష్ణలంకకు చెందిన పాప షేక్ అతిఫా (4) చికిత్స నిమిత్తం తల్లిదండ్రులు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. దీంతో దీవెన ఫౌండేషన్ గ్రూఫ్ సభ్యులైన విజయవాడ సిటీ పోలీస్‌లు ఇనస్పెక్టర్ శ్రీకాంత్, కానిస్టేబుల్ నాగేంద్రలు శుక్రవారం పాప ఇంటికి వెళ్లి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న దీవెన ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, నాగేంద్ర

15న ప్రజారక్షణ భేరీకి తరలిరావాలి

విజయవాడలో
ఆటోలకు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బాబూరావు, కాశీనాథ్

తిరువూరులో...

ప్రజాశక్తి - విజయవాడ : అసమానతలు లేని అభివృద్ధి, ప్రత్యామ్నాయ విధానాల కోసం సి.పి.ఎం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో జరిగే ప్రజా "రక్షణ భేరి" బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం విజయవాడ రైల్వే స్టేషన్ గడియార స్తంభం సెంటర్‌లో బహిరంగ సభ పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. నాయకులు ఆటోలకు పోస్టర్లు అంటించి, ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్ బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడారు. ఈ నెల 15న నిర్వహించే ప్రజారక్షణ భేరి కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం ఎన్.టి.ఆర్ జిల్లా కమిటీ సభ్యులు కె. దుర్గారావు, ఆటో శాఖ కార్యదర్శి ఎం. హనుమంతరావు. సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, నగర నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** ముఠా వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజారక్షణ భేరీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మికుల యూనియన్ అధ్యక్షులు బాబు, జిల్లా నాయకులు వీరభద్రరావు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** ఎ.కొండూరులో మండలానికి చెందిన ప్రజానాట్యమండలి కళాకారులతోను సిపిఎం నాయకులతోనూ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి సమావేశమై ప్రజానాట్యమండలి దళాలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సన్నద్ధమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జీవి రంగారెడ్డి సహాయ కార్యదర్శి పంబి వెంకటేశ్వరరావు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **నందిగామ :** సిపిఎం ప్రజా రక్షణ భేరి చలో విజయవాడ నవంబర్ 15 జయప్రదం చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం నందిగామ సుందరయ్య భవనంలో సిపిఎం ప్రజా రక్షణ భేరి చలో విజయవాడ నవంబర్ 15 వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఆర్టీసీ డిపో, ఆర్టీసీ బస్టాండ్, మసీద్ కాంప్లెక్స్, సీతారాంపురంలలో శుక్రవారం సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ సిపిఎం జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, పాల్గొన్నారు. **విజయవాడ :** విజయవాడ పోలీసు కంట్రోల్ రూమ్ ఆటో స్టాండ్ (సిఐటియు) వద్ద సూరిబాబు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి విజయవాడ తూర్పు నగర అధ్యక్షులు రాజు ఆటోరంగం తూర్పు సిటీ కార్యదర్శి రూబెన్ హాజరయ్యారు. కె.శివ, దుర్గారావు, సత్యనారాయణ, కరీముల్లా తదితర ఆటో కార్మికులు ఎఐటియుసి నుంచి సిఐటియులోకి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ కమిటీ కార్యదర్శి సత్తి (సత్యనారాయణ) అనిల్, పాల్గొన్నారు.

ఎ.కొండూరులో...

జగ్గయ్యపేటలో

నందిగామలో...

విజయవాడలో ...

6 నుండి పత్తి కొనుగోలు

ప్రజాశక్తి - నందిగామ ఈ నెల 6వ తేదీ నుండి సిసిఐ నిబంధన మేరకు నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోలు జరుగుతాయని నందిగామ ఎఎంసి కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని పత్తిని నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకురావాలని కోరారు. పూర్తి వివరాలకు నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సంప్రదించాలని కోరారు. **కంచికచర్ల :** కంచికచర్ల మార్కెట్ యార్డులో ఈ నెల 6న పత్తి కొనుగోలు చేయనున్నట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీనివాస్ రావు శుక్రవారం తెలిపారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల పరిధిలో పత్తి పంట సాగు చేసిన రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు ముందుగా రైతులు ఆయా గ్రామాల్లో గల ఆర్బికె లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మార్కెట్ యార్డులో సిసిఐ లో పత్తి విక్రయించి మద్దతు ధర క్వింటాళ్లకు 7020 పొందాలన్నారు.

హిందీ టీచర్‌ను కేటాయించండి

ప్రజాశక్తి వత్సవాయి : వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో హిందీ టీచర్ లేక విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ హైస్కూల్లో 650 మంది విద్యార్థులు ఉన్నారు. 15 సెక్షన్లు ఏర్పాటు చేశారు. పదో తరగతిలో నాలుగు సెక్షన్లు విద్యార్థులు ఉన్నారు. ప్రతి సబ్జెక్టుకు ముగ్గురు టీచర్లు ఉండాల్సి ఉండగా హిందీకి ముగ్గురి టీచర్లకి ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఇద్దరూ టీచర్లు లేకపోవడంతో ఆరు నెలల గడిచిన ఒక్క పాటం కూడా పూర్తి కాకపోవడంతో విద్యార్థుల ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి హిందీ టీచర్‌ను కేటాయించాలని కోరుతున్నారు.

సయ్యద్ షాజిదాకి సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో ఎల్ఎండి చదువుతున్న ఎస్‌డి షాజిదా రాష్ట్ర స్థాయి షటిల్ టోర్నమెంట్‌లో సోమవారం నుంచి జరగ బోయే పోటీలను పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం కళాశాల యాజమాన్యం, అధ్యాపక బందం సహచర విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కళాశాల ప్రెసిడెంట్ జల్ల తిరుపతిరావు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

పలు సంక్షేమ పథకాలు అమలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో అభివద్ధిఅంటే మొండితోక బ్రదర్స్ అని, వైఎస్ఆర్పిపి లీగల్ సేల్ న్యాయవాది అద్దంకి మణిబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు నందిగామలో పెత్తందారి వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ప్రస్తుతం నందిగామలో జవాబు దారి వ్యవస్థ నడుస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గంలో అనేకమైన సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - భవానీపురం : జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్ల ఇళ్ల స్థలాన్ని ఇవ్వాలని సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడం హర్షణీయమని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్ర అభివద్ధి కోసం జర్నలిస్టులు చేస్తున్న కషిని గుర్తించి సిఎం జగనన్న ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమని ఆకుల పేర్కొన్నారు.

ఎస్‌టి మహిళలపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం కె కొత్తపాలెం గ్రామానికి చెందిన ఎస్టీ మైనర్ బాలిక, మరో ఇద్దరు మహిళలపై అమానుష దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన దోషులకు న్యాయస్థానం ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని వివిధ ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేసారు. మోపిదేవిలో శుక్రవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కేవిపిస్, ఐద్వా, దళిత ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజాచంద్ తో పాటు దాడి చేసిన అతని సోదరి రాధిక, తమ విధులను దుర్వినియోగం చేయడమే కాకుండా బాదితులపై మరోసారి దాడిచేసిన సచివాలయ కానిస్టేబుల్ స్రవంతి, మోపిదేవి ఎస్ఐ పద్మలను ఈ కేసులో ముద్దాయిలుగా చేర్చాలని శాఖాపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన నిందుతుడు స్వేచ్ఛగా తిరగడంతో ప్రజలకు చట్టాలపై నమ్మకం సన్నగిల్లుతుందని బాదితులను మరింత భయానికి గురిచేస్తుందని అన్నారు. ఈ విషయంలో న్యాయ పోరాటానికి సిద్ధం అవుతున్నామని వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కు తమ డిమాండ్లను తెలియజేస్తామని అన్నారు. జిల్లా కోర్టులో ముద్దాయిల బెయిల్ రద్దు అప్పీలు కు వెళ్తామని ప్రైవేటు కంప్లైంట్ కూడా వేసి న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఇలాంటి దారుణ ఘటనలు జరుగకుండా కఠిన శిక్షలు విధించే విధంగా అధికారుల పనిచేయకుంటే ఆ అధికారులపై కూడా ఒత్తిడి తీసుకువచ్చి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షత వహించగా ఐద్వా జిల్లా కార్యదర్శి వి. జ్యోతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సి హెచ్ రాజేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సి హెచ్ రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్, ఐద్వా జిల్లా అధ్యక్షులు సి హెచ్. బసవపూర్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆదిశేషు, మోహనరావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆనంద్ బెనర్జీ, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్, ఎంఆర్పిఎస్ కన్వీనర్ కె. నవీన్, కాంగ్రెస్ అవనిగడ్డ అధ్యక్షులు వీర రాఘవులు, కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి సురేష్, శ్రీనివాస రావు, సహదేవుడు, నాగమల్లేశ్వరావు, గంగరాజు, బెజవాడ నాగేశ్వరరావు, ఏడుకొండలు, వైకుంటరావు, తానంకి పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

చిట్టెమ్మ భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు

ప్రజాశక్తి విలేకరి కొడాలి శ్రీనివాస్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ప్రజాశక్తి కృష్ణాజిల్లా కలెక్టరేట్ విలేకరి కొడాలి శ్రీనివాస్ మాతృమూర్తి కొడాలి చిట్టెమ్మ (76) శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మచిలీపట్నం చినఉల్లింకిపాలెంలోని స్వగృహంలో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విలేకరి శ్రీనివాస్ తండ్రి ప్రభాకర్ మృతి చెందిన ఏడాదిలోపే తల్లి చిట్టెమ్మ కూడా మృతి చెందడం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

పలువురు నివాళులు : చిట్టెమ్మ భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.రవి, బి.సుబ్రహ్మణ్యం తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంకా ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.బి.నాథన్, కమిటీ సభ్యులు డి.ఎస్.ఆర్.వి. ప్రసాద్, సిహెచ్.కృష్ణ తదితరులు కూడా ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ నాయకులు రమ, ఎం.పోలినాయుడు, సి.హెచ్.జయరావు, ఎన్.ఎస్.నారాయణ, రాజు, ఎం.డి. యూనస్, మచిలీపట్నం ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు ఎ.శేషుబాబు, సీనియర్ పాత్రికేయులు అశోక్, రమేష్, వినయ్, సునీల్, ప్రజాశక్తి విలేకరులు కె.జాకబ్, బాబూరావు, 19వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత తదితరులు చిట్టెమ్మ భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి జిఎం సంతాపం : విలేకరి కొడాలి శ్రీనివాస్ మాతృమూర్తి చిట్టెమ్మ మృతికి ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

ఘంటసాల ఎండిఒకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిషత్ అభివద్ధి అధికారి కే.వెంకట సుబ్బారావుకి పదోన్నతి లభించింది. ఆయనకు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ప్రమోషన్ వచ్చింది. శుక్రవారం రిలీవ్ అయ్యారు. ఇన్నాళ్ళూ సహకరించిన ప్రజాప్రతినిధులకు, వివిధ పార్టీల నేతలకు, ముఖ్యంగా ప్రజలకు, మండలంలోని వివిధ శాఖల అధికారులకు కార్యాలయ సిబ్బందికి కతజ్ఞతలు తెలియజేశారు. పదోన్నతి పొందిన సుబ్బారావుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : రైతాంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానని గాడెల్లి డేవిడ్ సమ్యూల్ తెలిపారు. శుక్రవారం స్థానిక లక్ష్మన రావుపురం లోని ఫెయిత్ టెంపుల్ దేవాలయం లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని)లకు కతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డ్ ద్వారా ప్రభుత్వం రైతులకు అందించే పథకాలను సక్రమంగా అందేలా చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో జక్కుల ఆనందబాబు, బందెల థామస్ నోబుల్ ,క్రైస్తవ సంఘాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :సాయం కోసం ఎదురు చూసే పేద వారికి నేనున్నా అంటూ వేలాది రూపాయలు సహాయం చేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా కల్పిస్తున్న నేత ఎమ్మెల్యే వంశీ అని వీరవల్లి గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్ అన్నారు. బాపులపాడు మండలం,వీరవల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేదవారికి ఎమ్మెల్యే వంశీ సమకూర్చిన ఆర్థిక సాయాన్ని గురువారం పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసాలతో కలిసి అందజేశారు. వీరవల్లికి చెందిన సూదిగొండ ఆచార్యలు, మోర్ల గోపి,షైక్ బాజీ లకు వైద్య ఖర్చులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.15000 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయినబాబి, పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా, ఆత్మూరి బాలాజీ, మోర్ల ఆంజనేయులు, గండి వెంకట్ చిన్నారావు,తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న గ్రామ కన్వీనర్ రత్న సుధాకర్, పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా

కలెక్టర్‌ను కలిసిన అధికారులు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీ పట్నంలోని కలెక్టర్ చాంబర్లో నూతనంగా నియమి తులైన కష్ణాజిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. రాములు నాయక్, గుడివాడ డిఎల్‌డిఓ కె.వెంకట సుబ్బారావు లు శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ విధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

భవనం పునర్నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం దళితవాడ అంబేద్కర్ భవనం పునర్నిర్మాణం కోసం గన్నవరం మండల ఎంపీపీ అనగాని రవికి దళిత ఉద్యోగులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అనగాని రవి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ దృష్టి కి తీసుకొని వెళ్లి అంబేద్కర్ హాల్‌లో 500 మంది కి సరిపడా పెద్ద భవనం పునర్నిర్మాణంకి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ తిరివిధి రవి, యమ్ఈయఫ్ గన్నవరం అధ్యక్షులు బొకినాల కోటేశ్వరరావు, మోటుపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

ఎంపీపీ కి వినతిపత్రం ఇస్తున్న దళిత ఉద్యోగులు

కేసరపల్లి ఒకటో వార్డు మెంబర్‌గా శ్రీధర్‌బాబు విజయం

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని కేసరపల్లి గ్రామపంచాయతీ 1వ వార్డుకు న్యాయస్థానం ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన రీకౌంటింగ్ జాస్తి శ్రీధర్ బాబు ఏడు ఓట్లు అధిక్యంతో విజయం సాధించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య రీకౌంటింగ్ ప్రక్రియను అధికారులు నిర్వహిం చారు. 2021 ఫిబ్రవరి 21న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 1వ వార్డులో జాస్తి శ్రీధర్ బాబుపై మూల్పూరి మాధవన్ రెండు ఓట్లు అధిక్యంతో గెలుపొందాడని అప్పట్లో అధికారులు ప్రకటించారు. కౌంటింగ్ సక్ర మంగా జరగలేదని అబ్జెక్ట్ చేయగా శ్రీధర్ బాబును బయటకు పంపి ఏకపక్షంగా ఆర్వో వ్యవహరించి మాధవన్ గెలుపొందినట్లుగా ప్రకటించారనే వాదన ఉంది. అయితే కౌంటింగ్ సక్రమంగా జరగలేదని శ్రీధర్ బాబు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించగా జడ్జి రికౌంటింగ్ కు ఆదేశించారు. దీంతో మాధవన్ హైకోర్టులో అప్పీల్ చేసినప్పటికి క్రింది కోర్టు తీర్పును సమర్థిస్తూ రికౌంటింగ్ జరపాలని ఉత్తర్వులు ఇచ్చింది.



పత్రం అందుకుంటున్న శ్రీధర్ బాబు

గుడివాడ ఆర్డీఓ పద్మావతి పర్యవేక్షణలో రిటర్నింగ్ అధికారి తహసీల్దారు సిహెచ్. నరసింహారావు కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రీకౌంటింగ్ చేపట్టారు. బ్యాలెట్ పత్రాలను క్షుణంగా పరిశీలించిన తర్వాత జాస్తి శ్రీధర్ బాబుకు 213, మూల్పూరు మాధవను 206 ఓట్లు వచ్చినట్లుగా ధవీకరించారు. శ్రీధర్ బాబు విజయం సాధించినట్లుగా పత్రాన్ని అందజేశారు. డీఎల్పీవో సంపత్ కుమారి, ఎంపీడీవో సత్యకుమార్. ఈఓపీఆర్డీ వెంకటేశ్వరమ్మ, సూపరిం టెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అలజడి సష్టించినందుకు మధవన్ తో పాటు అతని సోదరుడు ఎంవీఎల్, ప్రసాద్ ను ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిష్పక్షపాతంగా రీకౌంటింగ్ ప్రక్రియ నిర్వహించిన అధికారులకు ఏఎంసీ మాజీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేసరపల్లిలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఇంత కాలానికి న్యాయం గెలిచిందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక హారతి ఇచ్చి పంచాయతీ కార్యాలయంలోకి స్వాగతించారు. నిజం గెలిచిందంటూ గ్రామంలో ప్రజలు అడుగడుగున నీరాజనాలు పలికారు. జె వి బి కుమార్ ,జేవిడి ప్రసాద్, మూల్పురి ధన కోటేశ్వరావు, జాస్తి వీరబాబు, మూల్పురి హరిచంద్ర ప్రసాద్, వార్డు సభ్యులు శ్రీధర్ బాబును అభినందించారు. శ్రీధర్ బాబు మామయ్య పొట్లూరి బసవరావు ఇంటి వద్ద సందడి వాతావరణం లో సంబరాలు జరిగాయి. గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు వచ్చి శ్రీధర్ బాబుకు అభినందనలు చెప్పారు.

పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చినగొన్నూరు, కట్టవాని చెరువు గ్రామాలలో గ్రామ ప్రజల మంచినీటి సదుపాయం కొరకు కేంద్ర రాష్ట్ర పభుత్వాల భాగస్వామ్యం తో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ మంచినీటి కుళాయి సదుపాయం కల్పించేందుకు పైపులైను ఏర్పాటుకు రూ 41 .00 లక్షలతో చినగొన్నూరు గ్రామమలో, రూ 57.50 లక్షలతో కట్టవాని చెరువు గ్రామం లో భూమి పూజ శుక్రవారం నిర్వహించినట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్. సి.పి, నాయకులు దక్కుపాటి శశి భూషణ్ మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్, ఉపాధ్యక్షులు శాయన వెంకట పూర్ణ రవి కుమార్,ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు ముక్కు సోమేశ్వరరావు చినగొన్నూరు గ్రామ సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్, కట్టవాని చెరువు సర్పంచ్ బోట్ల వీరమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఆకట్టుకుంటున్న లేపాక్షి క్రాఫ్ట్ బజారు

దేశవ్యాప్తంగా తయారైన హస్త కళారూపాలు ఒకే వేదికపై ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

భారతీయ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతి రూపమైన ప్రాచీన హస్త కళలు ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఏర్పాటు చేసిన లేపాక్షి క్రాఫ్ట్ బజారు ఎగ్జిబిషన్ సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. ఎపి హస్త కళల అభివృద్ధి సంస్థ, కేంద్ర జౌళి శాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో దాదాపు వందకు పైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన లేపాక్షి క్రాఫ్ట్ బజార్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్త కళా రూపాలను ప్రదర్శిస్తున్నారు.

దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలకు చెందిన హస్త కళాకారులు కళా నైపుణ్యంతో తయారు చేసిన లేపాక్షి ఆకృతులను కొనుగోలు చేసేందుకు సందర్శకులు ఆసక్తి చూపుతున్నారు. ప్రదర్శనలో కొండపల్లి, ఏటికొప్పాక నిర్మల్ బొమ్మలు, ఎపి ఉడ్‌కార్వింగ్స్, బంజారా క్రోచెట్ లేస్, హైదరాబాద్ పెరల్స్, ఆర్టిఫిషియల్ జ్యూవెలరీ, మెటల్ కాస్టింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్, ఫర్నిచర్, బొబ్బిలి వీణల, కలంకారి పెయింటింగ్స్, మదనపల్లి పోటరీ జ్యూట్ బ్యాగ్స్, రోజ్ ఉడ్ కార్వింగ్స్, లెదర్ వేర్, క్రాకరి, తంజావూర్ పెయింటింగ్స్, డైమండ్ ఫోటోస్, వులన్ కార్పెట్స్, మంగళగిరి, పోచంపల్లి వెంకటగిరి గద్వాల్ సిద్దిపేట్ నారాయణ్‌పేట్ చీరలు, కలంకారి బాటిక్ ప్రింటింగ్ బెంగాలి కాటన్ కాశ్మీరి సిల్క్ కోసా సిల్క్ మధురై లక్నో చికన్ వర్క్ నారాయణవరం గాగ్రా చోళి కాటన్ ప్రింటెడ్ సంబల్ పూర్, ఖాదీ వస్త్రాలు, బెడ్‌షీట్లు వంటి హస్త కళా రూపాలు సందర్శకులను కనువిందు చేస్తున్నాయి. ఈ నెల 9వ తేదీ వరకు ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సెలవు రోజుల్లో కూడా కొనసాగుతుందని హస్త కళల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.విశ్వ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: రోడ్డు ప్రమాదాల నివారణకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఉదయం తమ ఛాంబర్‌లో పోలీస్, ట్రాన్స్‌పోర్టు, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులు బ్లాక్ స్పాట్‌లను గుర్తించి కమిషనర్‌కు నివేదించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల వద్ద సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల వెంట అక్రమ ఆక్రమణలను తీసివేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, జి.వి.ఎస్.డి.మూర్తి, ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ బి శ్యాంప్రసాద్, ఆర్అండ్‌బి డిఈఈ వై.శశిభూషణ్, నేషనల్ హైవే డిఈఈ ఎం శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎసిపి ఆర్.రామచంద్రరావు, విఎంసి చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కే.వీ సత్యవతి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

జగనన్నా... డ్రోన్లు ఏవన్నా!

డ్రోన్లకు లబ్ధిదారులకు పంపిణీ చేసే ఏజెన్సీని ఖరారు చేయడంలోనూ, ధర నిర్ణయించడంలోనూ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. ఈ నేపథ్యంలో డ్రోన్లు అందుబాటులోకి రావడంలో ఆలస్యం అవుతోంది. అందువల్ల యంత్రసేవ పథకంలో భాగంగా రబీ సీజన్‌కైనా ఉపయోగపడేలా లబ్ధిదారులకు వెంటనే డ్రోన్లకు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

15 నుండి ధాన్యం కొనుగోళ్లు

ప్రతీ రైతుకు తెలిసే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ అదితి సింగ్, ఆర్‌డిఒలు పి.సాయిబాబా, మాధవి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, డిఎస్ఒ మోహన్‌బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నాగమణమ్మ, మార్క్‌ఫెడ్ డిఎం నాగమల్లిక పాల్గొన్నారు.

కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలి

విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమాన్యాలు, మార్కెటింగ్, సివిల్ సప్లైస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జెసి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు పూర్తి సహకారం అందించి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లాలో 23 రైస్ మిల్లులను కస్టమ్ మిల్లింగ్ రైస్ (సియంఆర్)గా ధాన్యం సరఫరాకు గుర్తించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల పాత్రకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతి రైస్ మిల్లుకు ప్రభుత్వం తరుపున కస్టోడియన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా గోనె సంచులను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మిల్లర్లు రైతుల నుండి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అమానుషంపై ఆగ్రహం

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, మాజీ ఎమ్మెల్యే సౌమ్య

చేశాడు. గత ఏడాది శ్యామ్ కుమార్ స్నేహితులకు, స్థానిక కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఓ యువకుడికి మధ్య గొడవ జరిగింది. దీంతో అప్పట్లోనే శ్యామ్ కుమార్ స్నేహితులు అతడిపై దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ విద్య సర్టిఫికెట్లు తీసుకునేందుకు బుధవారం కళాశాలకు వచ్చిన ఆ యువకుడికి, శ్యామ్ కుమార్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో రాత్రి 8:30 గంటల సమయంలో దళిత యువకుడైన శ్యామ్‌కుమార్‌కు ఓ వ్యక్తి ఫోన్‌చేసి..."శివ సాయి క్షేత్రం సమీపంలో గొడవ జరుగుతోంది, త్వరగా రావాలి' అని కోరాడు. దీంతో శ్యామ్‌కుమార్ తన స్నేహితుడితో కలిసి బైక్‌పై అక్కడికి వెళ్లాడు. అప్పటికే అద్దెకు తీసుకుని సిద్ధంగా ఉంచిన కారులోకి శ్యాం కుమార్‌ను ఆరుగురు యువకులు బలవంతంగా ఎక్కించి గుంటూరు జిల్లావైపు తీసుకెళ్లారు. దీంతో అతని వెంట వచ్చిన స్నేహితుడు...పోలీసులకు, స్నేహితులకు సమాచారం ఇచ్చాడు. నాలుగు గంటలపాటు నరకం చూపెట్టి కారులో తిప్పుతూ తీవ్రంగా కొట్టారు. దాహంగా ఉందని శ్యామ్ ప్రాధేయపడగా, కారును ఆపి రహదారి మధ్యలో కూర్చోబెట్టి మూత్రం పోసి కులం పేరుతో దూషించారు. 'ఇవీ...మీ బతుకులు' అంటూ అవహేళన చేశారు. అనంతరం గుంటూరు టోల్‌గేట్ వద్ద కారులోనే శ్యామ్‌ను వదిలేసి..'ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయి' అని హెచ్చరించి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని సోదరుడికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన బాధితుడు కారు నడుపుకుంటూ విజయవాడ బస్టాండ్ వరకూ వచ్చాడు. అక్కడికి అతని సోదరుడు వచ్చి కారులో కంచికచర్ల పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితుడిని నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు.

సిపికి 11 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమాన్ని ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలిపారు. వీటిలో ట్రాఫిక్ సమస్యల గురించి, అసాంఘిక శక్తుల గురించి, కుటుంబ కలహాలుగురించి, ఆర్థికనేరాలు గురించి, స్థలం తగాదాల గురించి మొదలుగునవి మొత్తం 11 కాల్స్ చేయగా పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారి చేశారు. డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేయుటకు, పోలీసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని సి.పి తెలిపారు.

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE ATNANDIGAMA, KRISHNA (NTR)DISTRICT,
E.P.1429/2021 IN A.A.320/2013

Between:
M/s. SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED . . . DHr
And:
SRINIVASA ENGINEERING CONSTRUCTIONS COMPANY, Rep by its Managing partner Potluri.Vishnu Vardhana Rao and another ... JDr's

SALE OF IMMOVABLE PROPERTY
The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable properties belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on **22-11-2023** in the premises of XVI Additional District Judge at Nandigama, Krishna (NTR) District at **10:30 Am**.

SCHEDULE OF THE PROPERTY
Schedules of Immovable Property belongs to 1nd JDR Mr. Potluri.Vishnu Vardhana Rao acquired under sale deed dated 16-12-1998 executed by Mr. Yerramreddy Venkateswara Rao under registered sale Deed No. 2314/1998 SRO Kanchikacherla, Krishna (NTR) District.
Krishna (now NTR) District, kanchikacherla S.R.O, paritala Gram Panchyat and Village in Survey No.273/1A, an extent of Ac 0.78 cents of Dry land, being bounded by
East : Land of Mandala Nageswararao, Mutayya and others
South : Land of Namburi Venkayya
West : Land of Thota Nagalakshmi and others
North : Land of Mandala Mariyamma and others
DHR'S VALUE Rs.20,00,000/-
(BY ORDER OF THE COURT)
T.V.V.S.SARMA
Advocates,Nandigama, Krishna District

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
E.P. NO. 23/2018 OS 913/2015
Between :
Syndicate Bank, Rep. by its Branch Manager, Gandhi Nagar Branch, Vijayawada - 10. .... Decree Holder
And
G.Mehar Babu and another ... Judgement Debtors
Judgement Debtor No.2 :
Debashish Pal, S/o S.R. Pal, Hindu, aged about 50 years, R/o B/52, Navabharat Apartment, Ayodhya Nagar, Vijayawada.
పై నెంబరు ఇ.పి.లో 2వ జెడిఆర్ అయిన మీకు పై ఇ.పి. నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు ఇ.పి. సంగతులు తెలియజేయవలసినదిగా పై కోర్టువారు ఆదేశించియున్నారు. కావున ది. 16-11-2023 వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా తమ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరయి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 16-11-2023
విజయవాడ. **బి.సూర్యనారాయణ కుమార్,**
ది.02-11-2023 **అడ్వకేట్,**
బిఎస్ఎన్‌కె లా అసోసియేట్స్,
క్లాసిక్ టవర్స్, రత్నమాంబ స్ట్రీట్, మొగల్‌రాజపురం,
విజయవాడ- 10. సెల్ : 98480 17859.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
MV.OP. No. 2389 OF 2022
Between:
G. Venkateshwari & another ...Petitioners
AND
M.Srinivasa Rao & another ...Respondents
To,
M. Srinivasa Rao, S/o. Adiseshaiah, aged major, Occ.: Owner of Motorcycle bearing No.AP39-AF-6751, R/o. D.No.00, Main Road, G. Konduru, Krishna District--521229 ...Respondent No.1
Whereas the Petitioner herein has instituted MVOP for seeking compensation on the account of accident against you. You are hereby summoned to appear in the court of Hon'ble XI Addl. Chief Judge, City Civil Court at Hyderabad, in person or through Advocate duly instructed, on **23-11-2023** at **10:30** a.m., failing which the matter will be heard and decided ex-parte.
//By order of the Hon'ble Court//
MODIGARI POLISHETTY
G. SAIBABU
Advocates
D.No.11-5-410/2/5, Street No.10, Sri Venkateshwara Colony, Saroornagar, Hyderabad.
Cell No. 70135 58489

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A. NO. 568/2022 IN I.P. NO. 57/2015
Between :
Ch.Uma Chandra Sekhar (Creditor) .... Petitioner
And
Vikram Ramanamma @ Ramana (Debtor) & Others .... Respondents
టు
రెస్పాండెంట్ నెం.2 :
సిహెచ్.రాధారాణి, భర్త : లేటు నాగరాజు, డోర్‌నెం. 30-3-12, దుర్గా అగ్రహారం, విజయవాడ-2.
పై నెంబరు ఐ.ఎ.లో 2వ రెస్పాండెంటు నోటీసు నిమిత్తం ది. 10-11-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. సదరు ది. 10-11-2023వ తేదీన రెస్పాండెంట్లు గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. ఆక్షేపణలు వున్న యెడల పై తెలిపిన కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.
వాయిదాతేది : 10-11-2023
ఇట్లు
బి.ఎల్.వి.ఫణేష్‌కుమార్,
పిటీషనరు తరఫు న్యాయవాది,
విజయవాడ-11.
సెల్: 98482 64075.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
GWOP NO: 61/2023
Between
కొత్త రూపవతి. ...పిటిషనర్
మరియు
NIL ... రెస్పాండెంట్
పై నంబర్ పిటిషన్ ను, పిటిషనర్ తన మైనర్ కుమారుడైన వెంకట సత్య రోహిత్ తరపున ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తులను అమ్ముకొను నిమిత్తము అనుమతించవలసిందిగా దాఖలు చేసుకుని యున్నారు. ది. 15-11-2023 వ తేదీన ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల పై తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తమ అభ్యంతరములు తెలియ జేసుకొనవలయును. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.
ఐటెం నెం.1:- షెడ్యూల్ దాఖలా 400.36 చ. గ. స్థలంలో అనిర్దిష్టపు జాయింట్ హక్కు గల 38 చ. గ..ల స్థలమున్ను మరియు షెడ్యూలు దాఖల స్థలంలో నిర్మాణం గావింపబడుతున్న "శ్రీరంగ ఎన్ క్లేవ్" అను భవన సముదాయము నందు గ్రౌండ్ ఫ్లోర్ లోని ప్లింత్ ఏరియా & బాల్కనీ మరియు కామన్ ఏరియా 1450 చ. అడుగులున్ను మరియు సెల్లార్ నందు కార్ పార్కింగ్ 100 చ.అడుగులున్ను గల ప్లాట్ నెంబర్ GF -02 కు హద్దులు:-
తూర్పు: ఓపెన్ టూ స్కై
దక్షిణం: ఓపెన్ టు స్కై రోడ్డు వైపు
పడమర: స్టెప్స్, కామన్ కారిడార్, లిఫ్ట్
ఉత్తరం: ఓపెన్ టూ స్కై
ఐటెం నెం. 2 :- షెడ్యూలు దాఖల 400. 36 చ.గ. స్థలములో అనిర్దిష్టపు జాయింట్ హక్కు గల 38 చ.గ. స్థలమున్నుమరియు షెడ్యూల్ దాఖల స్థలంలో నిర్మాణం కావింపబడుతున్న "శ్రీరంగ ఎన్ క్లేవ్" అను భవన సముదాయం నందు సెకండ్ ఫ్లోర్ లోని ప్లింత్ ఏరియా & బాల్కనీ మరియు కామన్ ఏరియా 1250 చ. అడుగులున్నుమరియు సెల్లార్ నందు కార్ పార్కింగ్ 100 చ.అడుగులున్ను గల ఫ్లాట్ నెంబర్ S. F- 01 కు హద్దులు:-
తూర్పు: స్టెప్స్, కామన్ కారిడార్, లిఫ్ట్
దక్షిణం: ఓపెన్ టు స్కై రోడ్ వైపు
పడమర: ఓపెన్ టూ స్కై
ఉత్తరం: ఓపెన్ టూ స్కై
// శ్రీ కోర్టు వారి అనుమతితో //
యర్రం రెడ్డి బాబురావు,
అడ్వకేట్, నందిగామ
సెల్ నెం: **9440761334**

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా సమీక్షలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు రాజాబాబు, డిల్లీరావు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్, విజయవాడ : వచ్చే సాధారణ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్.డిల్లీ రావు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా శుక్రవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో 2014, 2019 సాధారణ ఎన్నికల నిర్వహణ గురించిన సమాచారంతో పాటు 2024 సాధారణ ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్ల గురించి సమీక్షించారు. మచిలీపట్నం కలెక్టరేట్ నుండి కలెక్టర్ రాజాబాబు, ఎస్‌పి జాషువా మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఒక పార్లమెంటు నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో మాన్ పవర్ సంబంధించి సెక్టార్ అధికారులు 159, మైక్రో అబ్జర్వర్లు 1940, ప్రిసైడింగ్ అధికారులు 1940, పోలింగ్ ఆఫీసర్స్ 7757, బి ఎల్ ఓ లు 1763 మంది అవసరం కాగా, దాని ప్రకారం ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రంలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ నిర్వహణకు శిక్షణ కేంద్రంతో పాటు స్ట్రాంగ్ రూము, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డిల్లీరావు, సిపి క్రాంతి రాణా టాటా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి నియోజక వర్గాల వారీగా నమోదైన ఎఫ్ఐఆర్‌లు, కేసుల ప్రస్తుత పరిస్థితి తదితరాలను వివరించారు. 2023 డిసెంబర్ మొదటి వారానికి ప్రొవిజనల్ ఎన్నికల నిర్వహణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం, డబ్బు రవాణా తదితరాల అడ్డుకట్టకు తీసుకునే చర్యలు, చెక్‌పోస్టులకు సంబంధించిన అంశాలను కూడా వివరించారు. ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

ఈ నెల 4, 5 తేదీలతో పాటు డిసెంబర్ 3, 4 తేదీల్లో కొత్తగా ఓటు హక్కు పొందడం, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు సరిచేయడం వంటి వాటి కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈ శిబిరాలు జరిగే తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోలు అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటు నమోదుతో పాటు అక్టోబర్ 27న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సరిచేయడం, చనిపోయిన వారిని ఓటును జాబితా నుంచి తొలగించడం, ఓటరు కార్డులో తప్పుల సవరణ తదితర సేవల కోసం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు.

రైతులకు సాయం అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలంలో చినలింగాల రైతులకు సాగనీరు ఎత్తిపోతల నిమిత్తం రెండు మోటార్లులను గతంలో వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము సమకూర్చారని రైతులు పేర్కొన్నారు. శుకక్రవారం స్థానిక బైపాస్ రోడ్డులోని వెనిగండ్ల రాము వ్యక్తిగత కార్యాలయంలో వెనిగండ్లను కలిసి రైతులు తమ సమస్యలను వివరించారు. వెంటనే స్పందించిన రాము సాగునీరు ఎత్తిపోతల మెటీరియల్ సమకూర్చటానికి ఫౌండేషన్ ద్వారా తన వంతు సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంపట్ల వైసిపి ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. ప్రభుత్వం నుండి సాయం చేస్తుందేమో అని ఎదురుచూపులు చూసి, ఏ సహాయం అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న వెనిగండ్ల రాము

సామాజిక బస్సుయాత్ర కాదు.. భ్రమల యాత్ర : టిడిపి

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో గురువారం వైసీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికారత బస్సుయాత్ర కాదని అది ప్రజలను భ్రమల్లో ముంచిన యాత్ర అని టిడిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్లక్ పాలనలో వైసీపీ బస్సు యాత్రలో తమ పార్టీ వి తప్ప మరెవరి బ్యానర్లు కనిపించకూడదని జనసేన తెలుగుదేశం పార్టీల ఫ్లెక్సీలను తొలగించడం వారి నింతత విధానాలకు పరాకాష్ట అన్నారు. ప్రభుత్వా సుపత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి మంత్రులు వస్తున్నారని అదే ఆసుపత్రిలో వారి నాయకుల దాడికి గురై చికిత్స పొందుతున్న గిరిజన మహిళలను అక్కడ నుంచి తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పార్టీ నాయకులు బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు

యాత్ర పేరుతో ప్రతిపక్షాలను అణిచివేత అమానుషం

అవనిగడ్డలో గురువారం వైసిపి ప్రభుత్వం సామాజిక సాధికారత యాత్ర పేరుతో అవనిగడ్డలోని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం, ప్రతిపక్ష పార్టీల ఫ్లెక్సీలను తొలగించడం వాటి స్థానంలో వారి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రక్రియను కొనసాగిస్తూ మరోపక్క సామాజిక సాధికారత అంటూ ఊరేగడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.

' కొమ్మారెడ్డి' విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : శ్రీ సత్య సాయి సేవ సమితి వారు సెప్టెంబరులో ఆచార్యదేవోభవ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినీలు ప్రతిభ కనపర్చారని కొమ్మారెడ్డి పాఠశాల హెచ్‌ఎం ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఆంగ్ల, తెలుగు మాధ్యమాలలో నిర్వహించగా అందులో జిల్లా స్థాయిలో పదోవ తరగతి చదువుతున్న తమ విద్యార్థిని ఈ. మహేశ్వరి ప్రథమ స్థానాన్ని విఎ న్ఎల్ శ్రీవిద్య ద్వితీయ స్థానాన్ని సాధించారన్నారు.అలాగే 9వ తరగతి చదువుతున్న లక్ష్మీ సక్కుబాయి, ఎస్. సంజన, ఏ. హనీశ్రీలు ప్రోత్సాహక బహుమతులను సాధించారన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు

బహుమతులు పొందిన విద్యార్థినీలు

'ఎస్‌విఎల్ క్రాంతి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 విభాగంలో అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కళాశాల వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎన్ నందిని, టి శ్రావణి, వి ప్రవీణ్ కుమార్, ఎస్కే భాష, కే సాంబశివరావులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా అండర్ 17 విభాగంలో ఎం లలిత, ఫుట్బాల్ పోటీకి, రిషిత సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వీరంతా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు శనివారం నుండి సోమవారం వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనబోతున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, కళాశాల పిడి అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు కృషి

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులలో నైతిక విలువలు పెంచడానికి విద్యా సామర్థ్యాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్య సమగ్ర సర్వే నిర్వహించామని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అయినపూరు, తాడంకి, అగినపర్రు, మర్రివాడ, మేడూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మూడో, ఆరో తరగతి 9వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యా బోధన విధానంపై విద్యార్థుల సామర్థ్యం పై ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అయినపూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవనారాయణ, మర్రివాడ ప్రధానోపాధ్యాయులు రమేష్, సీఆర్పీ రవితేజ బిందు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో తాళ్ళపాలెం అర్ బీ కె, కానూరు అర్ బీ కె ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు కానూరు పీఏసిఎస్ అద్యక్షులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, సి ఈ ఓ అడపా శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్రమ కేసులు పెట్టడం తగదు : టిడిపి

ప్రజాశక్తి - గుడివాడ : రోజురోజుకీ తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి భయపడుతున్న జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి తమ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుకక్రవారం స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించి జైలుకెళ్ళి బెయిల్ పై బయట తిరుగుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. టిడిపి పార్టీలో ఉన్న ముఖ్య నాయకులపై కూడా అక్రమ కేసులు పెట్టి బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. స్కిల్ స్కాం అంటూ చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన ఈ ప్రభుత్వం కనీసం ఆరోపణ నిజం అని నిరూపించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతునికి నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఇందిరాసి శ్రీనివాసరావు (లీడర్ శ్రీను) అనారోగ్య కారణంగా మృతి చెందగా శుకక్రవారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాములు వేరువేరుగా భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-గన్నవరం : ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివద్ధియే మౌంట్ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యం అని పూనె ప్రావిన్స్ చైర్మన్ రెవ. బ్రదర్. జయకో గర్వాసిస్ అన్నారు. శుక్రవారం స్థానిక వి. యస్. సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో నాలుగు రోజుల పాటు జరగబోయే సాహిత్య, సాంస్కృతిక పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కష్ణా జిల్లా ఎస్పి పి.జాషువా మాట్లాడుతూ నేటి రోజుల్లో విదేశాల్లో ఉద్యోగం చేయడమే పరమావధిగా భావిస్తున్నారు అని, అలా కాకుండా సివిసర్వీస్ ద్వారా మాతభూమికి సేవచేయవచ్చునీ తెలియజేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న సి.బి.యస్. ఇ. రీజినల్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ ఏ పోటీలోనైనా పాల్గొనాలని, గెలుపు ,ఓటమిలను ఎంచకూడదనీ ప్రయత్నమూ మాత్రమే చేయాలని సూచించారు. ఈ పోటీలు ఆరవ తేదీ వరకు జరుగుతాయని, ఇందులో ఐదు రాష్ట్రాల నుండి 27 పాఠశాల నుండి సుమారు విద్యార్థులు 700 విద్యార్థులు, ఉపాధ్యాయులు మొత్తం 1250 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రావిన్స్ ప్రొవిన్సియల్ సుపియర్ రెవ. బ్రదర్ షైన్ అలెక్స్, హైదరాబాద్ లిటిప్లవర్ ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. షాజన్ ఆంటోనీ, రెవ. బ్రదర్. జిమ్మీ కురియోకోస్ పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ'

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని పాములలంక గ్రామంలో శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, నర్రా వెంకట అప్పారావు, గ్రామ మాజీ సర్పంచ్ పాముల శ్రీనివాసరావు, పాముల ప్రకాష్ తదితరులు పాల్గొని రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోవడం వల్ల ప్రజలకు చేకూరే మేలులు గురించి వివరించారు. ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం యొక్క ప్రతిఫలాలను గ్రామస్తులకు వివరించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : రాష్ట్ర అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీనీ గెలిపించుకోవాలని రావి అన్నారు. మండలంలోని పురిటిపాడు గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ - ఇది బాబు షూరిటీ కార్యక్రమాన్ని శుక్రవారం గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమిల్లి రామ్మోహన్ రావు యూనిట్ ఇంచార్జ్ కాగిత నరేంద్ర బూత్ ఇంచార్జ్ బొర్రా ప్రసాద్, పొలగానీ వనబాబు ,బొర్రా శ్రీను,సాంబశివరావు,బొర్రా మధు శాయన పుష్పవతి , బెల్లంకొండ ఏడుకొండలు , పామర్తి సత్తిబాబు శాయన ప్రసాద్ ఈడే మోహన్ పాల్గొన్నారు



హీరోను సన్మానిస్తున్న అభిమానులు

సందేశాత్మక చిత్రం 'నరకాసుర'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మంచి సందేశంతో కూడిన చిత్రం నరకాసుర అని ప్రతి ఒక్కరూ చూడదగిన చిత్రమని, హీరో రక్షిత్ అట్లూరి అన్నారు. శుక్రవారం విడుదలైన నరకాసుర చిత్రాన్ని నగరంలోని స్వర్ణప్యాలెస్ థియేటర్‌లో హీరో వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందని, ప్రతి ఒక్కరూ ఆదరిస్తున్నారని అన్నారు. నరకాసుల చిత్రం ఏపీ తమిళనాడు సరిహద్దుల్లో కాఫీ, మిరియాల ఎస్టేట్ నేపథ్యంలో సాగుతుందని అన్నారు. సమాజంలో ఎప్పటికపుడు కొత్తదనం ఉన్న కథలను ఎంచుకుని చేస్తున్నానని ప్రేక్షకులు కూడా చక్కగా ఆదరిస్తున్నారని అన్నారు. నాది విజయవాడేనని ఇక్కడే పుట్టి పెరిగానని, సినిమా రంగంలో కూడా ఆదరణ మంచిగా ఉందని ఈ సందర్భంగా ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఇంతకుముందు పలాస సినిమా చేశానని ఆ సినిమా కూడా ఆదరించారన్నారు. ఇప్పటికే నాలుగు సినిమాలు చేశానని మంచి ఆదరణ లభించిందని అన్నారు. త్వరలో శశివదన సినిమా విడుదల కానుందని, తరువాత ఆపరేషన్ రావణ సినిమా కూడా షూటింగ్ జరుగుతుందని తెలిపారు. అనంతరం నగరంలోని ఎల్ఇపిఎల్ మాల్‌తో పాటు పలు థియేటర్లలో సినిమాను ప్రేక్షకులతో వీక్షించారు. ప్రేక్షకుల నుండి మంచి స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు.

టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ అండర్ -14, అండర్ -17 జిల్లా జట్ల ఎంపికలకు సంబంధించి సెలక్షన్స్ నగరంలోని పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు గుంటూరు జిల్లాలోని తాడికొండలోనరి జెమ్స్ పబ్లిక్ స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. **అండర్ -14..**బాలుర విభాగంలో హర్షిత్, లోహిత్, రుషీల్, ఎంపికవ్వగా బాలికల విభాగంలో ఐశ్వర్య ఉజ్వల, ఎంపికయ్యారు. అండర్ -17 విభాగంలో బాలికలు పి.సంహిత, ఎం.తన్వి, ఎంపికవ్వగా బాలుర విభాగంలో పి.సత్య ఎంపికయ్యారు. ఈజట్టుకు కోచ్‌లుగా వై.దామోదర రెడ్డి, వి.భార్గవి, స్వపన్‌లు వ్యవహరించనున్నారు.

'జగనన్న సురక్ష'పై సమీక్ష

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మండలంలోని గుంటుపల్లిలో శుక్రవారం గ్రామంలోని ఎఎన్ఎంలు వాలంటీర్లు ఆశా వర్కర్లతో గ్రామపంచాయతీ ఈవో మునేశ్వరరావు జగనన్న సురక్షా నమోదు కార్యక్రమం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న సురక్షా నమోదు ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమ తీరుతెన్నుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేశారు. జగనన్న సురక్షా నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ఎమ్ లు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ దంపతులు శుక్రవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఇఒ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం చిత్రపటం అందజేశారు.

జీన్స్ రీసైకిల్ షో

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఫ్యాషన్ విద్యలో విద్యార్థులకు ఫాబ్రిక్ డిజైనింగ్‌లో అపార అవకాశాలుంటాయాయని సమన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ అధినేత్రి సమన ముసవి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం బెంజిసర్కిల్ సమన విద్యాసంస్థల ప్రాంగణంలో జీన్స్ రీసైకిల్ షో అమె సంస్థ డైరక్టర్ అల్తఫ్ హుస్సేన్‌తో కలిసి ప్రారంభించారు. ఫ్యాషన్ విద్యార్థినులు తమ స్వతహాగా జీన్స్ వ్యర్థాలతో తయారు చేసిన దుస్తులను తొడుక్కుని ప్రదర్శిస్తూ రాంప్ వాక్ చేశారు. దీపావళి దీప ర్యాంప్ వాక్ కూడా నిర్వహించారు. కన్నులపండుగ సాగిన ఈ అధునాతన దుస్తుల నడక పలువుర్ని ఆకర్షించింది. ఈ సందర్భంగా ప్రతిభకనపర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

జీన్స్ రీసైకిల్ షోలో పాల్గొన్న యువతులు

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎస్ఆర్ఆర్ అకాడమీ విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా యస్‌జిఎస్ సెలక్షన్స్‌లో యస్.ఆర్.ఆర్. చెస్ కోచింగ్ అకాడ మి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచింగ్ అకాడమి డైరెక్టర్ పి.రేణుక, ప్రెసిడెంట్ జె.సౌజన్య తెలిపారు. నగరంలోని చెస్ అకాడమిలో శుక్రవారం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ చైతన్య కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న కె.సందీప్ నాలుగు రౌండ్లులో నాలుగు పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం సాధించాడన్నారను. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న యం.జితేష్ నాలుగురౌండ్లలో మూడు పాయింట్లు సాధించి తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. మారుతీనగర్‌లోని రవీంధ్ర భారతి స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థి యం.వెంకట రాహుల్ నాలుగు రౌండ్లలో మూడు సాయింట్లు సాధించి ఆరవ స్థానం సాధించాడన్నారు. యస్.ఆర్. ఆర్ చెస్ కోచింగ్ అకాడమిలో నిపుణులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం వల్లనే మంచి ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనపరచి పతకాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమి కోచ్, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ ఎస్ఎమ్.ఫణికుమార్ పాల్గొని విజేతలను అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

అంతర్ జిల్లా సైక్లింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నున్నలో ఉమ్మడి కష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) అండర్ - 14, 17 బాల బాలికల సైక్లింగ్ ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. నున్నలోని పోలవరం కుడి ప్రధాన కాల్వకట్ట 100 అడుగుల రోడ్డుపై నిర్వహించిన ఎంపికల పోటీలను కష్ణాజిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సుగుణరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కష్ణాజిల్లాలోని పలు పాఠశాలల నుంచి సుమారు 60 మంది సైక్లిస్టులు హాజరయ్యారు. వ్యక్తిగత టైమింగ్‌తో పాటు మాస్ స్టార్ట్‌లో అండర్ - 14, 17 విభాగాల బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జిఎఫ్ ఎపి) ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు బాపట్ల జిల్లా చింతాయపాలెంలో నిర్వహించనున్న అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్ - 14, 17 విభాగాల బాల బాలికల పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు నున్న జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ టి.శ్రీలత తెలిపారు. పోటీల నిర్వహణకు సైక్లింగ్ జాతీయస్థాయి క్రీడాకారులు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎంవి.సత్యప్రసాద్, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికలు నిర్వహిస్తున్న దృశ్యం

న్యాయం కోసం భార్యాభర్తల ధర్నా

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక భవానీపురం 42వ డివిజన్ పరిధిలోని శివాలయం సెంటర్‌లో గల ఓ వాణిజ్య సముదాయ భవంతిలో తనకు వాటా ఉందని, దానిలో గల షాపింగ్ కాంప్లెక్స్‌లో వచ్చే అద్దెలు గత కొంత కాలంగా తనకు ఇవ్వకుండా స్థానిక వైసిపి కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి మామ పడిగపాటి సుబ్బారెడ్డి ఇబ్బందులకు గురిచేస్తూ, భయపెడుతున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ ఊర్మిళానగర్‌కు చెందిన బాధిత కుటుంబ సభ్యులు సోముల వెంకటేశ్వర రెడ్డి తన భార్య, తల్లితో కలిసి శుక్రవారం వైసిపి కార్యాలయం ముందు రోడ్డుపై ధర్నాకు దిగారు. శివాలయం సెంటర్‌లో గల సుమారు 240 గజాల స్థలంలో నిర్మించిన వాణిజ్య భవనాన్ని ముగ్గురు కలిసి కొనుగోలు చేశారు. అందులో బాధితుడు సోముల వెంకటేశ్వర రెడ్డి, అన్నెం నాగేశ్వర రెడ్డి అలాగే 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి కలిసి భవనాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపాడు. అయితే తన 80 గజాల స్థలంలో కట్టిన షాపింగ్ కాంప్లెక్స్, ఆపైన నిర్మించిన దాన్ని 42వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ కార్యాలయానికి ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితుడు సోముల వెంకటేశ్వర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాలుగా వ్యాపార సముదాయ భవంతిలో వచ్చిన అద్దెలో తన భాగానికి చెందిన అద్దె డబ్బులు ఇవ్వకుండా మిగిలిన ఇద్దరు వాటాదారులు వారికున్న అధికారంతో తనను బెదిరిస్తున్నారని వాపోయాడు. పోలీసువారిని ఆశ్రయించిన, మధ్యవర్తులను ఆశ్రయించినా ఎటువంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్త పరిచాడు. పెద్దలు, పోలీసుల సమక్షంలో ఒప్పందం ప్రకారం నా స్థలంలో నిర్మించిన షాపులకు చెందిన అద్దెలు ఇప్పించాలని, తనకు న్యాయం జరిగే వరకూ ఈ విధంగానే ధర్నా కార్యక్రమం చేస్తానని వాపోయాడు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని ఎమ్మెల్యేతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా పరిష్కరిద్దామని మాట ఇవ్వడంతో బాధితుడు శాంతించాడు.

ధర్నా చేస్తున్న బాధితులు

పట్టణాభివృద్ధికి ప్రణాళిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని పదో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ప్రబలుతున్నాయని ఈ విషయాన్ని చైర్మన్ రాఘవేంద్ర దృష్టికి ఆ ప్రాంతవాసులు తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రాఘవేంద్ర శుక్రవారం సమస్య ఉన్న ప్రాంతానికి వెళ్లి సమస్యను పరిశీలించి డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని దోమలు నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అర్బన్ మార్కెట్ ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ పురపాలక సంఘం పరిధిలో మెప్మా మహిళా అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసినట్లు, ఈ మార్కెట్ శుక్ర, శనివారాల్లో కొనసాగుతున్నట్లు మెప్మా సిఎంఎం.శ్రీధర్ తెలిపారు. ఈ మహిళ అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, సప్తగిరి, ఇండియన్ బ్యాంక్ మానేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిఒలు, అర్‌పిలు, గ్రూప్ సభ్యులు కొనుగోళ్లు చేసినట్లు తెలిపారు.

యుటిఎఫ్ గంపలగూడెం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల యుటిఎఫ్ ఉపాధ్యాయ శాఖ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గౌర్రాజు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పోతురాజు ఏడుకొండలు ఎన్నికైనారు. గురువారం రాత్రి గంపలగూడెంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎన్నిక అనివార్యమైంది. గౌరవాధ్యక్షులుగా పి విజయబాబు, ఉపాధ్యక్షులుగా పి వసంతరావు, కె రజని, కోశాధి కారిగా పి కృష్ణయ్య, కార్య దర్శులుగా కోట రాధాకష్ణ, సిహెచ్ రమేష్, కే శివలక్ష్మి, జి.రత్న ప్రసాద్, కే మురళి, వి రమేష్ కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం శ్రీను, నాయకులు ముత్తయ్య, చిల్లపల్లి రమేష్ పలు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఉన్నారు.

సరికొత్తగా విక్స్ కాఫ్ డ్రాప్స్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్‌ను సరికొత్తగా మార్కెట్లోకి తీసుకువచ్చామని వీటి పట్ల ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారని దీనిపై విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నామని సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విక్స్ ఆధ్వర్యంలో వివిధ రకాలైన ఉత్పత్తులు ఇప్పటికే మార్కెట్‌లో ఉన్నాయని, అయితే నూతనంగా కఫ్ డ్రాప్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని వీటి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశ:తో సరికొత్తగా బోల్ చీర్ గీతాన్ని కూడా తీసుకు వచ్చామని విజయవాడ నగరంలో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.